తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
12 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 2340 మొబైల్స్ రికవరీ

○రూ.20 లక్షల విలువైన 102 మొబైల్ ఫోన్ల అందజేత

○మొబైల్ కేంద్రంగానే సైబర్ మోసాలు

○రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ రికవరీ మేళాలో జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 102 ఫోన్లను గుర్తించి రికవరీ చేసి మొబైల్ ఫోన్లయజమానులకు, భాదితులకు జిల్లా ఎస్పీ కె.నరసింహ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరం 7వ దఫా మొబైల్ మేళా నిర్వహించి రికవరీ చేసిన మొబైల్స్ ను బాధితులకు అందించామన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 2340 మొబైల్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు.రూ.20 లక్షల విలువైన 102 మొబైల్స్ బాధితులకు అందించినట్లు తెలిపారు. మొబైల్స్ రికవరీలో జిల్లా పోలీసుల కృషి ప్రశంసనీయం అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సైబర్ వారియర్స్ నిరంతర శ్రమ ఫలితంగానే ఈ 102 మొబైల్ బాధితులు అందించగలిగామన్నారు.వీటిని వివిధ రాష్ట్రాల నుంచి రికవరీ చేసినట్లు తెలిపారు.పోయిన మొబైల్స్ ను గుర్తించడానికి సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు వచ్చినట్లు వివరించారు. ఎవరైనా మొబైల్ పోగొట్టు కున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా దరఖాస్తు చేసి, పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణలో, ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పోలీసులు పనిచేస్తున్నట్లు తెలిపారు.మన కోసం పోలీసు ఉన్నారని భావన కలిగి పోలీసు కృషిని గుర్తించాలని అన్నారు.పంట డబ్బులు అకౌంట్ లలో వేస్తామంటూ అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు ఓటీపీ వివరాలు అడిగితే ఇవ్వవద్దని తెలిపారు.వారికి తెలిపి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు.వ్యక్తిగత వివరాలు ఎవరికి చెప్పవద్దని పేర్కొన్నారు. పండిన ధాన్యాన్ని రోడ్లపై అరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రైతులు ప్రజలు ధాన్యాన్ని రోడ్లపై అరబోయ వద్దని కోరారు. ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. హెల్మెట్ తప్పక ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, నిబంధనలు పాటించాలని సూచించారు. మొబైల్స్ పొందిన బాధితులు పోలీస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఐటి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నవంబర్ 11, (జనంసాక్షి) :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

# రోడ్డు మరమ్మతు



**రామన్నపేట, నవంబర్ 11 (జనంసాక్షి):** రామన్నపేట - అమ్మనబోలు రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ గుంతలతో ప్రయాణికులకే కాదు వాహనాలు సైతం తరచు మరమ్మత్తులకు గురవుతున్నాయి. రోడ్ల పరిస్థితి గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో చేసేది లేక ఆటో డ్రైవర్లు రోడ్డు గుంతలను మట్టితో పూడ్చాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం మండల కేంద్రం నుండి దుబ్బాక వరకు ఉన్న గుంతలు ఉన్న చోట మట్టిని వేసి పూడ్చారు. డ్రైవర్లు చేసిన పనిని పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ అధ్యక్షులు తుర్కపల్లి ఉపేందర్ సభ్యులు వెంకట్రావు, లగ్గాల శీను, నాంపల్లి బిక్షం, శ్రీపాల్ వర్మ, కప్పల రమేష్, నాంపల్లి రాజు, కూనూరు మల్లేష్, యాదాసు నరసింహ, బండమీద శీను, సుంకి నరేష్, మేకల అశోక్, మేకల నరసింహ, బి నరసింహ, సాయి, పిట్టల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్వల భవిష్యత్ కు పదవ తరగతి మొదటి అడుగు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.పదవ తరగతిలో మంచి మార్కులు, విషయ పరిజ్ఞానాన్ని సంపాదిస్తే ఇంటర్ తో పాటు అన్నింటిలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అందరికీ పుస్తకాలు వచ్చాయా, సిలబస్ ఎంతవరకు అయిందని, హాస్టల్లో భోజనం బాగుందా అని,చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు.దీని వల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్ లో సీటు వస్తుందని తెలిపారు.ఏదైనా ఉపాధి, ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగుతారని చెప్పారు.పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని అన్నారు.ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం, అభ్యసనం చేయాలని అన్నారు.ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని,ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం అదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల శ్రీ కొండడ రామాలయంలో అంగరంగ వైభవంగాలక్ష పుష్పయాగం



**నేరేడుచర్ల ( జనంసాక్షి):**
పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకోని నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం లక్ష పుష్పయాగంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రాధన అర్చకులు బృందావనం శ్రీరామ నరసింహ తేజ.అర్చకులు సత్యనారాయణ ఆద్వర్యంలో గోపూజ నిర్వహించి స్వామి వారిని పల్లకి మీద కల్యాణం మండపంలోకి తీసుకవచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అ్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాముడు, సీత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. 14 రకాల పూలతో పాటు తులసి, మరమంతో కలిసి లక్ష పుష్పయాగం చేయడంతో స్వామి వారి పీఠం మొత్తం పూలతో నిండిపోయింది. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహం, చతుర్థ కళాశాపన, అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయాణం. హెూమం కార్యక్రమంలు నిర్వహించారు. హెూమంలో కూర్చున్న దంపతులకు చక్రసాన్నం చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరాం.... జై శ్రీరాం అంటూ నినాదులు చేయడంతో ఆలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. హుజూర్నగర్ సీఐ చరమందరాజు, ఎస్సై రవిందర్ స్వామి వారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, భక్తులు రావులపల్లి ప్రసాద్, కొణతం చిన్నవెంకటరెడ్డి, నాగండ్ల శ్రీదర్, రాచకొండ నాగమాదవ్. పూర్ణచంద్రా రెడ్డి, వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, జంగయ్య, వీరయ్య, మాదవ్, శివ, శ్రీను, హరిబాబు, వెంకటరెడ్డి, లచ్చిరెడ్డి, చిన్నయ్య. సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు: మౌలానా అబుల్ కలాం ఆజాద్



**తుంగతుర్తి నవంబర్ 11 (జనంసాక్షి)**
విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత దేశ మొదటి విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ విద్య ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన మేధావి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ కేవలం ఒక స్వాతంత్ర సమరయోధుడి కాక గొప్ప విద్యావేత్త పండితుడు మానవతావాది అని ఆయన చేసిన సేవలు ఈ తరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు, ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయన్నారు, దేశంలో ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు తో పాటు విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టాడని కృషి చేయడంతో పాటు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని అన్నారు. భారత జాతీయ వాదం కోసం హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేశాడని అన్నారు, భారతదేశ విభజనను వ్యతిరేకించాడని అన్నారు, విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో మంచి ఆలోచనలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారని అన్నారు, ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలని అన్నారు ముఖ్యఅతిథిగా హాజరైన ఎండీ నసీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలోని విద్యావ్యవస్థను తీర్చి దిద్దిన వ్యక్తి మంచి పరిపాలన దక్షుడు అని అన్నారు, మైనార్టీ విద్యార్థుల కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. ముస్లింల విద్య కోసం అనేక విశ్వవిద్యాలయం స్థాపించాడని అన్నారు, ఆయన స్ఫూర్తితో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ మేరకు పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు తన వంతుగా పరీక్షా ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ సెక్యూరిటీ గార్డు అవార్డు పొందిన జానీ ని సన్మానించారు ఈ కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ మొహమ్మద్ అహద్, కళాశాల, పాఠశాల సమన్వయకర్తలు రమేష్, ఎస్ కే హబీబ్ భాష తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# దేవరకొండ ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక




**దేవరకొండ, నవంబర్ 11 (జనం సాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేవరకొండ నూతన నగర కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. నగర కార్యదర్శిగా పగిళ్ల విక్రమ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయంధర్ పాల్గొని మాట్లాడుతూ "జాతీయ పునర్నిర్మాణం అనేది కేవలం ప్రభుత్వ విధానాలతో సాధ్యం కాదని,ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరణ ద్వారా దేశం కోసం కృషి చేసినప్పుడే అది సాధ్యమవుతుందని అన్నారు. అదే ఏబీవీపీ సంకల్పం" అని అన్నారు. జాయింట్ సెక్రెటరీగా యలమల హేమ సుందర్, జి శివరామ రాజు, కె సునీత రాథోడ్, యు ప్రవళిక వైస్ ప్రెసిడెంట్ గా ఆర్ సంధ్య, అలేఖ్య, ఆర్ అరవింద్, జి అరవింద్న గర్ గర్ల్స్ కన్వీనర్ తోట అంకిత, గర్ల్స్ కో కన్వీనర్ వస్కుల కావ్య, ఆర్ మౌనిక నగర సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ బన్నీ స్టూడెంట్ ఫస్ట్ డెవలప్మెంట్ కన్వీనర్ ఏ శివ, సిద్దు స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ ఎన్ వరుణ్, వినోద్ నగర కార్యవర్గ సభ్యులు పి రామ్, హనుమంత్, నరసింహ, కిరణ్ కుమార్, సంతోష్, మనీ, గాయత్రి, సౌజన్య, కీర్తన, సునీత, సంధ్య, మౌనిక తదితరులను ఎన్నుకోవడం జరిగింది నూతన నగర కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్, ఐత రాజు కొండల్, భరత్, ఈశ్వర్ సహా పలువురు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజాకవి మరణం తెలంగాణకు తీరని లోటు

**చౌటుప్పల్ నవంబర్ 11(జనం సాక్షి)**
ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భార్గవ్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ కోఆర్డినేటర్ పెద్దగొని రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతల రాజు, చౌట లింగుస్వామి, వర్కాల రాము, ఆవుల రాజు, పబతి వెంకటేష్, చింతల శివ ప్రసాద్, మలిగే మల్లేష్, తోరుపునూరి రవి గౌడ్, తోరుపునూరి లింగుస్వామి, ఎస్సీ ఉదరి శ్రీనివాస్, బోయ సంపత్, రాజు, బోయ నవీన్, డాకోజు అజయ్, ఎర్ర శ్రవణ్, దిలీప్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# తాప్రా ఆధ్వర్యంలో రిలే దీక్ష అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతి పత్రం అందజేత




**భువనగిరి,నవంబర్ 11 (జనంసాక్షి)**
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సంఘ జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు ఆధ్వర్యంలో తమ డిమాండ్లు నెరవేర్చాలని కలెక్టరేట్ కార్యాలయంలో ముందు ఒకరోజు రిలే దీక్ష చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్చి 2024 అనంతరం ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఈ హెచ్ ఎస్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో చెల్లుబాటు కావాలని , వైద్య బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.30 గంటలఎ వరకు రిలే నిరాహార దీక్ష చేసి అనంతరం, యాదాద్రి కలెక్టరేట్లో, సి .జగన్మోహన్ ప్రసాద్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి మెమొరండం అందజేశారు. ఈ నిరాహార దీక్షకు ఉద్యోగస్తుల రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి , టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య , డి.టి. ఎఫ్ అధ్యక్షులు .ఎం .సత్తయ్య పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపి ఉపన్యసించారు.. ఈ రిలే నిరాహార దీక్ష లో సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. బాలేశ్వర్ , యస్.సుధాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, వై .బుగ్గయ్య,జిట్టా యాదిరెడ్డి,,బి.అంబేద్కర్, జి. జయమ్మ,, యస్. రాజారాం ,జి.జగన్మోహన్, జి. లక్ష్మీనారాయణ, , ముత్తయ్య, జిట్టా మాదిరెడ్డి,బుర్రా ఆంజనేయులు, పి ఎలియాస్, ఆర్ మల్లయ్య తదితరుల పాల్గొన్నారు.





# రైతులకు కాపస్ కిసాన్ తో మేలు

## దళారులకు మొబైల్ యాఫ్‌తో చెక్ - ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్

**కారేపల్లి, నవంబర్11(జనంసాక్షి) :**
కాపస్ కిసాన్ మొబైల్ యాఫ్‌తో రైతుకు ఎంతో లాభదాయకమని ఇల్లందు మార్కెట్ కమిటి కార్యదర్శి నరేష్‌కుమార్ అన్నారు. కారేపల్లి శ్రీ లక్ష్మీ కొటెక్స్ జిన్నింగ్ మిల్ ప్రాంగణంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా కారేపల్లిలో సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతుల పత్తిని కొనుగోలు చేస్తూ వారికి ప్రభుత్వం ధరను అందిస్తున్నట్లు తెలిపారు. రైతు పత్తి విక్రయాలలో మధ్యదళారులకు చెక్ పెట్టెందుకు ప్రభుత్వం కాపస్ కిసాన్ మొబైల్ యాఫ్ తీసుకవచ్చిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,150 మంది రైతుల నుండి మొత్తం 32,725.10 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,629 మంది రైతుల నుండి 43,293.45 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం చేపట్టిన "కాపస్ కిసాన్" మొబైల్ యాప్ రైతులకు మరింత పారదర్శకంగా,నేరుగా లాభదాయకంగా ఉండనుందన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి విక్రయానికి సంబంధించిన వివరాలను నేరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పత్తి విక్రయానికి తీసుకురావడానికి ముందు తేమ శాతం 12% కంటే తక్కువ ఉండాలని, తక్కువ తేమ ఉన్న పత్తికి మంచి ధర లభిస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సమానత్వంతోనే సమాజ అభివృద్ధి

## మైనారీటీ గురుకులంలో అబ్దుల్ కలాం అజాద్ జయంతి

**కారేపల్లి, నవంబర్ 11 (జనంసాక్షి) :**
మహిళల పట్ల వివక్షత లేకుండా సమానత్వం తోనే సమాజ పురోగతి సాధిస్తుందని సింగరేణి తహసీల్దార్ అనంతుల రమేష్, ఎస్సై సాయిన్ని నవిత లు అన్నారు. మంగళవారం కారేపల్లి ఎస్ఆర్ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకులంలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సైలు మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా చదివించాలని, అప్పుడే ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో దూసుకెళ్తరన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తుందన్నారు. పిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడు పై అవగాహన కల్పిస్తూ వుండాలని సూచించారు. మహిళలు ఆపద సమయాల్లో అధైర్యపడకుండా, వెంటనే డయల్ 100 కు సమాచారం అంధించాలని, స్ధానిక పోలీస్టేషన్ ఎస్ఐ, సీఐ ఫోన్ నంబర్ లు తమ ఫోన్లో సేవ్ చేసుకొవాలని సూచించారు. అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు మేమేంటోలు ప్రదానం చేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు అకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దారా సావిత్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండి. బాబు, కారేపల్లి మైనారిటీ నాయకులు ఎండీ.యూకూబ్ అలీ, షేక్ షఫీ, తాజుద్దీన్,ఎస్‌కె.యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు,భవాని, రాణి, కళష్ణవేణి తదితరులు పాఅలసఆన్నారు.



# మద్దులపల్లి ఊటవాగు అటవీ ప్రాంతంలో నెమళ్లను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ బీట్ అధికారులు

## వైద్య పరీక్షల అనంతరం ఖమ్మం అర్బన్ పార్క్ లో వదిలేసిన అధికారులు

**కామేపల్లి,నవంబర్ 11 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పరిధిలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ సరిహద్దుల్లో ఉన్న దట్టమైన ఊటవాగు అటవీ ప్రాంతంలో గుత్తి కోయలు సాగు చేస్తున్న పోడు భూముల వద్ద మంగళవారం మూడు నెమలి పిల్లలను ఫారెస్ట్ బీట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి మద్దులపల్లి ఊటవాగు సమీపంలో పోడు భూముల్లో గుత్తి కోయలకు మూడు నెమలి పిల్లలు కనిపించడంతో వెంటనే వారు తాళ్లగూడెం ఫారెస్ట్ బీట్ సెక్షన్ ఆఫీసర్ డి శిల్పకు సమాచారం అందించారు.స్పందించిన ఆమె మద్దులపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగరాజు, ప్లాంటేషన్ ఆఫీసర్ సతీష్ తో పాటు సిబ్బందితో కలిసి వెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నారు.వెంటనే వాటిని కామేపల్లి పశు వైద్యశాలకు తరలించారు. అక్కడ వాటికి పశు



వైద్యాధికారి డాక్టర్ నాగులు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు నెమలి పిల్లలను ఖమ్మం అర్బన్ పార్క్ కు తరలించారు.తమకు లభించిన నెమలి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయని వాటికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శిల్ప తెలిపారు.



# మత్స్య సహకార సభ్యులకు గుర్తింపు కార్డులు

**కారేపల్లి, నవంబర్11(జనంసాక్షి) :**
కారేపల్లి గేట్ కారేపల్లి పెద్ద చెరువు మత్స్యసహకార సంఘం నూతన సభ్యులకు మంగళవారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు .గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు గిరిజన మత్స్యశాఖ సొసైటీ నూతన సభ్యులుగా 21 మంది అర్హత పొందినారు. వారికి గేటు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సభ్యత్వ కార్డులను కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ కె.అనూష, కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిన్ని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, జక్కుల కుమార్, భానోత్ నాగార్జున, మత్య సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్న మెమోరియల్ స్కూల్లో 'గ్రీన్ డే, రెడ్ డే వేడుకలు

**చౌటుప్పల్ నవంబర్ 11(జనంసాక్షి)**
పట్టణ కేంద్రంలోని అన్న మెమోరియల్ పాఠశాలలో మంగళవారం గ్రీన్ డే,రెడ్ డే ను నిర్వహించారు.విద్యార్థులు పచ్చని దుస్తులు,ఎరుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరై ఆకట్టుకున్నారు.పచ్చని వృక్షాలు, పచ్చదనం యొక్క ప్రాముఖ్యత, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణపై వారికి చిన్ననాటి నుంచే చైతన్యం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# న్యూఢిల్లీ లో శిక్షణ పొందిన తేజ ఉపాధ్యాయులు

**కోదాడ,( జనంసాక్షి)**
శ్రీ అరబిందో ఆశ్రమం న్యూఢిల్లీ శాఖ అక్టోబర్ 30 నుండి నవంబర్ 10 వరకు వ్యాయామ విద్య మీద పది రోజుల శిక్షణకు దేశ వ్యాప్తంగా అధ్యాపకులను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి తేజ విద్యాలయ కోదాడ ఉపాధ్యాయులు మల్లేశ్వరి , కుమారి తిరుమల ఎంపికయ్యారు. ఇద్దరు ఉపాధ్యాయులు పది రోజుల శిక్షణను పూర్తి చేసుకొని పాఠశాలకు వచ్చి తేజ విద్యాలయలో తమ శిక్షణ అనుభవాలను వివరించారు. దేశ వ్యాప్తంగా 38 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో విద్యలో వస్తున్న మార్పులను, విద్యార్థులకు చక్కగా ఆటల ద్వారా పాఠాలు బోధించే విధానాలను నేర్పాలని చెప్పారు. ఈ శిక్షణ ఎంతో తమకు ఉపయుక్తంగా ఉందని వివరించారు. ఈ ఉపాధ్యాయ శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయులకు ఉచిత రవాణా, వసతి మరియు భోజన సౌకర్యం లను అరబిందో ఆశ్రమం వారు కల్పించారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు గల ప్రతి పాఠశాలకు అరబిందో ఆశ్రమం వారు ఇరవై వేల రూపాయల విలువ చేసే వ్యాయామ విద్య కు సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించటం జరిగింది. తేజ విద్యాలయ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి

### జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి .అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ

**భువనగిరి, నవంబర్ 11(జనంసాక్షి)**



జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించినారు. అబుల్ కలామ్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్, పట్టణ పుర ప్రముఖులు.,జిల్లా గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో పసుమర్తి సుభద్రమ్మ ఆకస్మిక మృతి

## భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు







**కల్లూరు నవంబర్ 11(జనంసాక్షి)**
ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం కల్లూరు పట్టణ మాజీ అధ్యక్షులు పసుమర్తి రామకృష్ణారావు మాతృమూర్తి పసుమర్తి సుభద్రమ్మ (76) అనారోగ్యంతో ఆకస్మికంగా మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పలువురు అధికారులు, రాజకీయ, ఆర్యవైశ్య ప్రముఖులు సుభద్రమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు పసుమర్తి రామకృష్ణారావు, శ్రీనివాస రావు లను ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుభద్రమ్మ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారారంగ. మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, సత్తుపల్లి అగ్రికల్చరల్ ఏడి శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు మండలం వ్యవసాయ అధికారి మాదాభత్తుల రూప, ఆర్యవైశ్య ప్రముఖులు చారుగుండ్ల అచ్యుతరావు, చలువాది నగేష్, రాయల మురళి, ధూప కుంట్ల మురళీకృష్ణ, పసుమర్తి నారాయణరావు, గుర్రం వెంకటేశ్వరరావు, దోసపాటి కృష్ణార్జునరావ్, దోసపాటి శ్రీనివాసరావు, సిద్ధం శెట్టి మధు, చారు గుండ్ల మురళీకృష్ణ, చుండూరు శ్రీనివాసరావు, జల్లా శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లంకొండ నాగేంద్రం, మనోహర్ మురళి నంబూరి నారాయణరావు కల్లూరు మండలం పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సంఘం నాయకులు మైలవరపు శ్యాం ప్రసాద్, నున్న వెంకటయ్య, పలువురు నిర్వాహకులు పలువురు మిత్రులు కాటమనేని బాబురావు, బొల్లం రామారావు, లంకా అప్పలనాయుడు, మిట్టపల్లి బాబు రాచమల్ల నాగేశ్వరరావు,, సిద్ధంశెట్టి జగన్, ధారామారావు, బొల్లం శంకర్ వివిధ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సామినేని రామారావును హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి

## సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా మండల నాయకులు ఇంజం నాగభూషణం ,బాదావత్ శీను

**కామేపల్లి,నవంబర్11(జనం సాక్షి):**
సామినేని రామారావును హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అన్నారు.కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో మంగళవారం సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం సిపిఎం పార్టీ మండల సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ సామినేని రామారావును హత్య చేయటం సరి అయింది కాదని సామినేని రామారావు వల్ల ఎవరికి ఏం నష్టం వాటిల్లిందని ఆయన కు హతమర్చారని హతమార్చడం వల్ల సిపిఎం పార్టీకి పేద ప్రజలకు తీరని లోటు జరిగిందని అన్నారు హత్య జరిగి 12 రోజులు కావస్తున్న పోలీసులు దుండగులను పట్టుకోలేక ఉండటానికి కారణాలు అనేకగా ఉన్నాయని ఆయన విమర్శించారు ఇప్పటికైనా పోలీసులు వెంటనే గుర్తించి దర్యాప్తు చేసి దుండగులను అరెస్టు చేయవలసిందిగా కోరారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులను సమీకరించి దశలవారీగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కిన్నెర రామచంద్రయ్య దేగల రాంబాబు సతీష్ పెరమయ్య వింజ వెంకటేశ్వర్లు ఉపేందర్ రాంబాబు శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 70 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు




**ఖమ్మం, నవంబర్ 11 (జనంసాక్షి)**
తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన టెలిపర్ఫార్మెన్స్ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. డిజిటల్ బిజినెస్ సర్వీసెస్, ఓమ్ని ఛానల్ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ సొల్యూషన్స్ అందిస్తు భారతదేశంలో 90,000 ఉద్యోగులు కలిగిన అతిపెద్ద సంస్థలో తమ విద్యార్థులు స్థానం సాధించడం హర్షణీయం అని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2001వ సంవత్సరంలో స్థాపించబడి దాదాపు 25 సంవత్సరాలుగా బహుళజాతి సంస్థల వినియోగదారులకు సేవలు అందిస్తున్న టెలిపర్ఫార్మెన్స్ ఉద్యోగాలకు గాను మొదటి విడతగా నిర్వహించిన గ్రూప్ డిస్కషన్స్ లో 70 మంది విద్యార్థులు ప్రతిభను కనబరిచారని, రానున్న వారం రోజులలో ఆపరేషన్స్ రౌండ్ నిర్వహించి తుది ఫలితాలను వెల్లడిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కస్టమర్ సర్వీస్ అసోసియేట్, కంటెంట్ మోడరేటర్ / అనలిస్ట్ హోదాలో ఉద్యోగాలు నిర్వహిస్తారని తెలిపారు. అమేజాన్, ఫేస్ బుక్, గూగుల్, యూట్యూబ్ వంటి అంతర్జాతీయ సోషల్ మీడియా సంస్థలుక్లైయింట్ గా కలిగిన టెలిపర్ఫార్మెన్స్ సంస్థ తమ కళాశాలను ఎంపిక చేసి నియామకాలను చేపట్టడం తమకు గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 1.92 లక్షల నుండి 2.4 లక్షల వార్షిక ఆదాయంతో పాటు ఇతర సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలకు సహకరించిన టాస్క్ జిల్లా మేనేజర్ పి. దినేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టెలిపర్ఫార్మెన్స్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూటర్ సయాన్ చక్రవర్తి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా౹౹ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**కల్లూరు నవంబర్ 11(జనంసాక్షి)**
రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలనుస్థానిక తాసిల్దార్ పులి సాంబశివుడు, అగ్రికల్చరల్ ఏవో మాదా బత్తుల రూప పలువురు జిల్లా అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్,. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతు లకు సహకరించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. రోజుకు ఎంత మేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది, ఎంత మేర రవాణా చేస్తున్నది, రైతులకు కల్పి స్తున్న వసతుల గురించి ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని, సూచించారు. సకాలంలో రైతుల అకౌంట్లో దాన్ని అమ్మకాలు డబ్బులు జమ ఏవిధంగా చర్య చేపట్టాలన్నారు. ధాన్యం రవాణాకు కేటా యించిన రైస్ మిల్లులలో లోడింగ్ చేసిన ధాన్యాన్ని సకాలంలో అన్లోడ్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి తాసిల్దార్ పులి సాంబశివుడు ఏవోఎం రూప, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు, రైతు సోదరులు ఏనుగు సత్యం బాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి మంగపతి, దేవరపల్లి శ్రీనివాసరావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తి నడుమ మహా అన్నదానం

## అతిథులుగా ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్



**ఖమ్మం, (జనం సాక్షి) :**
ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేట బొమ్మ స్వామి గుడి లో అయ్యప్ప స్వాముల భక్తి వైభవం కన్నులపండువగా వెల్లివిరిసింది. మండల దీక్షల ముగింపు సందర్భంగా కాలనీలోని బొమ్మ స్వామి గుడి ప్రాంగణం లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన-కీర్తనలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు వారిని సాంప్రదాయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి దర్శనం అనంతరం సిఐ అప్పల నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గురుస్వామి గొలుసుల తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగింది. శరణు శరణు అయ్యప్ప నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకలో గురు స్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తాడబోయిన రాంబాబు, చింతకాయల అంజయ్య, బరిగెల శేఖర్, బార్ అనిల్, కట్ల నరసింహారావు, బండి మనోజ్ తదితరులు స్వామి సేవలో పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**మధిర, నవంబర్ 11 (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే) ను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మందడి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని, పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్య కలిగించారని అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి,యుజిసి ఐఐఎఫ్ సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ, సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, తెలుగు అధ్యాపకు రాలు డా. ఎస్ ఇందిర, NSS ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.సుజాత, గులాం అఫ్జల్, హరినాథ్ బాబు, నరసింహారావు, నాగలక్ష్మి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులు పురుగులందులు విత్తనాలు చట్టాలకు లోబడి వ్యవహరించాలి



**మధిర, నవంబర్ 11 (జనంసాక్షి):** మధిర రైతు వేదికలో ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్లు, సొసైటీ సీఈఓ లతో సమీక్ష సమావేశం మధిర సహాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ చట్టాలకు లోబడి పని చేయాలని సూచించారు. ఎరువులను పిఓఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని ఏ రోజుకు ఆరోజు స్టాక్ రిజిస్టర్లలోనమోదు చేయాలని ఆదేశించారు. లైసెన్సులలో ఓ ఫాములు. పీసీలను ఇంక్లూడ్ చేసుకోవాలని సూచించారు .స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి డీలరు లైసెన్సులను షాపులలో ప్రదర్శించాలని అలాగే నేమ్ బోర్డ్స్ పెయింట్తో రాయించాలని తెలిపారు. రాబోయే యాసంగిలో యూరియాని రైతుల యొక్క విస్తీర్ణం ప్రకారం జాగ్రత్తగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మధిర వ్యవసాయ అధికారి కె. సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారి జిష్ణు డీలర్లు పాల్గొన్నారు.

### అందెశ్రీ మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్



**దమ్మపేట నవంబర్ 11 (జనంసాక్షి):** దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ బాంబు పేలుడు ఘటనను తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా తెలంగాణ గీత రచయిత అందెశ్రీ మరణం చాలా బాధాకరం అని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఢిల్లీ పేలుడు ఘటనలో ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు,గొంది మురళి మోహన్,లక్కినేని నరేంద్రబాబు,ముప్పిడి శ్యామ్ సుధాకర్, నల్లపు ఉదయ్,దర్గావళి బాలరాజు,అరుణ కుమారి,భవాని కృష్ణ యాదవ్, లాయర్లు పాల్గొన్నారు.

# అబుల్ కలాం గులాం మొహియుద్దీన్ 137 వ జయంతి వేడుకలు

**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం , నవంబర్ 11 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విద్యా వ్యాప్తికి కృషి చేసిన యోధుడు, భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సామినేని వెంకటయ్య,కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓబీసీ, ఎస్టీ , మైనారిటీ, ఐ యన్ టి యు సి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, జహీర్, గద్దం వెంకటయ్య,నూకారపు వేంకటేశ్వరరావు,బీరెడ్డి రమేష్, ముక్రం, ఫజల్ ,బందేల నాగార్జున, చంద్రిక, జాని, రమణ, సందీప్, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.అనంతరం ముదిగొండ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాదయాత్ర గుర్తు గా నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరబద్రం మరియు మండల కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని చూచించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య , మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ , ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు , మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూరి వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య ,గోకినపల్లి బీసీ సెల్ అధ్యక్షులు మీగడ నాగేశ్వరావు, పమ్మి కాంగ్రెస్ నాయకులు శివ , గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్ల సత్యనారాయణ,పుల్లయ్య, గంట శ్రీను, మస్తాన్ పాల్గొన్నారు.

# సిపిఎం నుండి 35 కుటుంబాలు సిపిఐలో చేరిక

**చర్ల. జనంసాక్షి** మండలంలోని తేగడ పంచాయతీలో గల జంగాలపల్లి. లోని. గ్రామస్తులు. సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై. ఈరోజు. %జూ×%. రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆడగర్ల తాతాజీ మండల కార్యదర్శి నుప పోతయ్య సహాయ కార్య దర్సులు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ మండల్ ఆర్గనైజర్ ఎస్ కె జాకీర్ హుస్సేన్. మండల కార్యవర్గ సభ్యులు. కోడి రెక్కల రాజారావు. ఉప్పులూరి నాగరాజు. ఉప్పులూరి వెంకట నరసమ్మ. కోట శంకర్. సమక్షంలో.35. కుటుంబాల వారు సిపిఎం నుండి సిపిఐ లో చేరారు.. ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు పెద్ద ఎత్తున జంగాలపల్లి లో 35 కుటుంబాల వారు సిపిఎం నుంచి సిపిఐ లో చేరటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కమ్యూనిస్టు పార్టీ అంటే నలుగురికి ఆదర్శంగా నిలవాలని. కమ్యూనిస్టు పార్టీ నిత్యం పేద ప్రజల అభివృద్ధి చేయంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతుందని అందుకే కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్ళయినా చెరగని ముద్ర వేసుకుందని ఈ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు డిసెంబర్ 26న ఖమ్మం లో జరుపుకోవాలని ఈ భారీ బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి 5 లక్షల మంది 45 దేశాల నుంచి ప్రతినిధులతో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ జరగబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారు. వాన రాశి సారయ్య వానరాశి జంపయ్య ఆధ్వర్యంలో. వాన రాసి సమ్మక్క .భద్రమ్మ .వెంకన్న .రంబాయమ్మ బాబు .సారమ్మ. ధనలక్ష్మి .వెంకటయ్య .సమ్మక్క. సిరిగిరి .రాంబాబు .పద్మ. పెద్దిరాజు సుశీల సాయిలు, పోచమ్మ గగనం. రాజు. లక్ష్మీ. బాబు .రజిత .సమ్మక్క చింతల .నరసింహం .భాగ్యలక్ష్మి. రాజు. లక్ష్మి హరికృష్ణ. ఈశ్వరి. వానరాశి. కృష్ణ. లక్ష్మి రమేష్ .అనూష .సిరిపాటి .అచ్చయ్య. పెంటమ్మ .ముత్యారు. లక్ష్మీ .మల్లేష్. నాగ దుర్గ. సుబ్బారావు. రేణుక. రేవెల్లి .వీరబాబు. జ్యోతి. తూర్పాటి .రాములు .ఎల్లమ్మ. రవి. సరిత. చింతల .నాగేష్ కళ్యాణి .మణెమ్మ .శంకర్ నాగమణి .వాన రాషి సురేష్ .భాగ్యలక్ష్మి. శంకర్ .సాయమ్మ. గగనం. శివాజీ. మిర్యాల .సమ్మయ్య .సమ్మక్క .తదితరులు చేరారు.



**మునుగోడు ప్రజల ఆపద్భాంధవుడు**

# రాజగోపాల్ రెడ్డి

**యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సభ్యురాలు పెద్దగొని మౌనిక గౌడ్**



**చౌటుప్పల్ నవంబర్ 11 (జనంసాక్షి):** మునుగోడు శాసనసభ్యులు కోమట ిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయం చేయడంలో, ప్రజాసేవలో ఆయనకు ఎవరూ ధీటు రారని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సభ్యురాలు పెద్దగొని మౌనిక గౌడ్ స్పష్టం చేశారు. మునుగోడు ప్రజల ఆపద్భాంధవుడని కొని యాడారు. మంగళవారం స్థానిక విలేకరు లతో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోనే కాకుండా ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా, కష్టం వచ్చినా నేను ఉన్నాను సహాయం చేయడానికి అని ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ముఖ్యం గా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజ లను, అనారోగ్యం తో బాధపడుతున్న వారిని వ్యక్తిగతంగా ఎన్నోసార్లు ఆదుకున్నారన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా ఆయన నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూనే, మరోవైపు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రని తెలిపారు. పేద విద్యార్థులకు సహాయం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను, కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేయించడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. రాజగోపాల్ రెడ్డి అందించే ఈ నిస్వార్థ సేవలు పార్టీలకు, రాజకీయాలకు అతీతమైనవని, ప్రజాసేవలో ఆయనకు గల అంకితభావం ఎందరికో ఆదర్శనీయమని మౌనిక గౌడ్ ప్రశంసించారు.

# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

**ఖమ్మం, నవంబర్ 11, (జనంసాక్షి) :**
ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హరీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



## టీ జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ గా గంగవరపు నరేందర్

**ఖమ్మం, (జనంసాక్షి):**
తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ 2 గా గంగవరపు నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ నియమకాన్ని టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి ప్రకటించారు. గంగవరపు నరేందర్ ఖమ్మం జిల్లాలో సుదీర్ఘ కాలం పనిచేశారు. గతంలో బదిలీపై వెళ్లిన ఆయన తిరిగి ఖమ్మం జిల్లాకు వచ్చారు. ప్రస్తుతం ఖమ్మం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఆడిట్ సెక్షన్ లో ఎస్ ఆర్ వో గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఖమ్మం జిల్లా లో పనిచేసే కాలంలో ఆ శాఖలో ఆయన తనదైన ముద్ర వేశారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రాపర్తి నగర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్డు కు తరలించి ప్రజలకు మరింత చేరువ చేశారు. ఈ కార్యాలయానికి కార్పొరేట్ హంగులు అద్ది ప్రజల నుండి, జిల్లా అధికారుల నుండి మన్ననలు పొందారు. టీజీవో ఖమ్మం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా గంగవరపు నరేందర్ నియామకం పట్ల పలువురు ఉద్యోగులు వర్షం వ్యక్తం చేశారు.



## త్రివేణిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**ఖమ్మం, (జనంసాక్షి):**
త్రివేణి లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల యాజమాన్య సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసారన్నారు. ఆయన గౌరవార్థం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008, సెప్టెంబరు 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్య, జాతీయాభివృద్ధికి, సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను నేడు స్మరించుకుంటారన్నారు. ఈ రోజు చదువు విలువ గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తద్వారా ప్రజలకు విద్య ఆవశ్యకతపై అవగాహన పెంచి, ఎక్కువ మంది పిల్లలను స్కూళ్లకు రప్పించే ఏర్పాట్లు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## వైన్ షాపుల కోసం చేసిన పెసా తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలి

### పూజారి గూడెంగ్రామస్తులు

**చర్ల జనంసాక్షి:**
గ్రామ పంచాయతీ పరిధిలో బార్ షాపుల ఏర్పాటు కోసం చేసిన పెసా తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని చర్ల పంచాయతీకి చెందిన పూజారి గూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు.యువత ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పత్రిక ప్రకటన విడుదల చేశారు.పెసా చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేయ్యకుండానే సంతకాలు సేకరించి సమావేశం నిర్వహించినట్లు రాసుకున్నారని ఆరోపించారు. కనీసం ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని,వారికి అనుకూలంగా ఉన్న వారితో సంతకాలు చేయించి పెసా గ్రామ సభ నిర్వహించినట్లు చూపుతున్నారని మండిపడ్డారు.అభివృద్ధి పనులు చేయిస్తామని కాలీ పేపర్లపై సంతకాలు చేయించుకొని పంచాయతీ ప్రజలు, అమాయకులైన ఆదివాసీ ప్రజలను మోసం చేసిన పంచాయతీ అధికారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.లేని యెడల గ్రామ పంచాయతీ ప్రజలను కూడగట్టి బార్ షాపుల ఏర్పాటును అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇదే విషయమై ఐటిడిఎ పీఓ, జిల్లా కలెక్టర్ గారికి పిర్యాదు చెయ్యనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూజారి గూడెం గ్రామస్తులు నీలం రమణయ్య, పూజారి ఆదినారాయణ,కుర్ల సాంబయ్య, నీలం కృష్ణ,వంటకాయల హేమంత్, పూజారి రాము,ఆలం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

నేరేడుచర్ల (జనంసాక్షి) :జాతీయ విద్యాదినోత్సవం"స్వాతంత్ర్య సమరయోధులు స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి "భారతరత్న" డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజీ సహచరుడిగా స్వాతంత్రోద్యమం లో పాల్గొని,తదుపరి స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా భారతీయ విద్యావ్యవస్థ పటిష్టత కోసం అవిశ్రాంత సేవలందించడం స్వతహాగా బహుభాషా కోవిదుడుగా కవిగా ప్రసిద్ధిగాంచడం ఆజాద్ కే చెందిందని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల నందు పఠనోత్సవం, లేఖనోత్సవంలో భాగంగా ధారాళంగా చదవడం,వ్రాయడంలో వెనుకబడిన విద్యార్థులకు ఉపకరించే చేతి వ్రాత పుస్తకాలను హిందీ సహోపాధ్యాయని యం.నాగమణి రూ.3000 లు వెచ్చించి అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం.సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, అఫ్రూన్, భానుమతి, వెంకటరెడ్డి,ఎన్ వి, బికోజి, బాలు, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, నగేష్, వినోద్, లాల్ సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




## గణితము, సామాన్య శాస్త్రాల పై శిక్షణ కార్యక్రమం

**చంద్రుగొండ, నవంబర్ 11(జనంసాక్షి):**
గణితము సామాన్య శాస్త్రాలపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని చంద్రుగొండ ఎంఈఓ మహంకాళి సత్యనారాయణ చంద్రుగొండ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చంద్రుగొండ జూలూరుపాడు అన్నపురెడ్డిపల్లి సుజాతనగర్ మండలాలనుంచి 50 మంది స్కూల్ అసిస్టెంట్ గణితము సామాన్య శాస్త్రానికి సంబంధించిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ 5 శిక్షణా కార్యక్రమం ను జిల్లా గణిత ఆర్పీలు సిహెచ్ మధుసూదన్ రావు, ఎం నాగేశ్వరావు,ఎల్ సునీత, ఎస్ నరేష్ ఫిజికల్ సైన్స్ సంబంధించి ఎండి వాజిద్, రాజశ్రీ, ఇందిరా లు శిక్షణ ఇచ్చారు.



## గుడిపూడి కోదండ రామయ్య దంపతుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

**పెనుబల్లి, నవంబర్ 11(జనం సాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలొ మంగళవారం స్థానికులు గోగినేని రమేష్ పద్మావతి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఏ కొండూరు మండల%శీ% కోదూరు గ్రామ వాస్తవ్యులు కీర్తీ శేషులు గుడిపూడి కోదండ రామయ్య అనంత సీతా రాములమ్మ ల జ్ఞాపకార్ధం వారి కుమార్తె గోగినేని పద్మావతి రమేష్ దంపతులు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.

## విఎం బంజర్ లో ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెనుబల్లి, నవంబర్ 11 (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామ పంచాయతీ లో మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐ కె పి సిసి శ్రావణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, బాజీ నాయక్, రైతులు అంకమ్మ రావు, రామారావు, శీను, ధనమ్మ, శైలజ, కృష్ణవేణి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలి

- రైస్ మిల్లులు కొర్రీలు పెట్టి కోతలు విధించి రైతులను నష్టపర్చవద్దు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, నవంబర్ 11 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలును వేగ వంతం చేసి రైతుల సమస్యను పరిష్కరించి, మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో బల్లురి అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత నెల రోజులకు పైగా ధాన్యం పోసి కొనుగోలు కాక వాతావరణం సహకరించక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అనేక మంది రైతుల ధాన్యం కొట్టుకపోయాయి, తడిసి మొలకట్టింది. అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన పంట కొనకుండా ప్రభుత్వం కాలయాపన చేయడంతో రైతులకు తార్పిన్లు, కూలిల ఖర్చు మీద పడుతుంది. లారీలు, భార్దాని, హమాలీల కొరత లేకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి. రైస్ మిల్లులు కొర్రిలు పెడుతూ కోత విధించటంతో రైతులకు ఎం మిగలక ఇబ్బంది పడుతున్నారని అధికారులు, రైస్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కయి రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని వెంటనే కొనుగోలును పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమతు, జంపాల అండాలు, రైతు సంఘం మండల అధ్యక్షు లు గన్నెబోయిన విజయభాస్కర్, మాజీ వైస్ ఎంపిపీ నాగటి ఉపేందర్ నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,గంగాదేవి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలు : సిఐటియు

### మండల గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్ రావు..

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
సంఘటిత అసంఘటితరంగా కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు సిఐటియు ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని సిఐటియు నేరేడుచర్ల సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్రావు అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావాలని చూస్తే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడి కార్మిక చట్టాల రద్దును ఆపగలిగామని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం పోరాట ఫలితంగా లేబర్ కార్డు వచ్చాయని దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత సంఘటితంగా కార్మికుల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం సిఐటియు అని.సిఐటియు పోరాటాల ఫలితంగా కనీస వేతన చట్టం అమల్లోకి వచ్చిందని ఆశా వర్కర్లు అంగనివాడీలు మధ్యాహ్న భోజనం మున్సిపాలిటీ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది వారి సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే సంఘం సిఐటియు అన్నారు. ఈ మహాసభలకు పొనుగోటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి,సిరికొండ శ్రీనివాస్, చందమల్ల మంగమ్మ, జయమ్మ, చందమల్ల బుల్లెపల్లి, శ్రీను, చందమల్ల వెంకన్న, జొన్నలగడ్డ వెంకన్న, ఎస్ కే జానీ, గుంజా రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన వైద్యుడు

### మానవతా ధృక్పదంతో వ్యవహరించడం పట్ల డాక్టర్ కృష్ణ కు పలువురు హర్షం వ్యక్తం



**దేవరకొండ, నవంబర్ 11(జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలో మానవత్వాన్ని చాటిచెప్పిన స్ఫూర్తిదాయక ఘటన వెలుగు చూసింది. దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన అనిత అనే గృహిణి ఇటీవల కాలేయ క్యాన్సర్‌తో కన్నుమూసి, చిన్నారి భవిష్యత్తు అనిశ్చితిలో నిలిచిపోయిన విషయం స్థానికంగా దిగ్భ్రాంతిని కలిగించింది. తల్లిని కోల్పోయి ఆదరాభావం లేక నిలిచిన ఆ పాప పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రముఖ వైద్యుడు డా. కృష్ణ ఆ పాపకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు.వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించిన ఆయన, సంజీవని హాస్పిటల్ తరఫున రూ.10,000 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో ఆపాపకు అందించి ఆదుకున్నారు. వైద్య సేవను కేవలం వృత్తిగా కాకుండా ఒక సమాజ బాధ్యతగా భావించే తన నిబద్ధతను ఆయన ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు.అనేక రకాలుగా పేదప్రజలకు తన వంతు సహాయం అందించే డా. కృష్ణ ఇంతకుముందు కూడా పేదలుకు, సహాయం కోరే కుటుంబాలకు శక్తివంచనలేక సహాయం చేస్తూ దేవరకొండ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా డా. కృష్ణ దాతృత్వాన్ని పట్టణంలోని పలువురు ప్రముఖులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, సేవాసంస్థల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**చౌటుప్పల్ నవంబర్ 11 (జనంసాక్షి)** పట్టణం కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం కొయ్యడ నర్సింహా గౌడ్ లక్ష్మమ్మ కుమారులు కోడళ్ళు కొయ్యడ వెంకన్న-పారిజాత, గాలయ్య-అనిత, శేఖర్-ప్రవళికలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారులకు అన్నం వడ్డించి అన్నదానం చేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు స్వామి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తోర్పునూరి నర్సింహా గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్ మార్గం శేఖర్ యాదవ్, అందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు, దాసరి మురళిస్వామి, బందరపు శివగౌడ్, చెరుకు చైతన్న, తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కే ఎల్ ఎన్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం

**కోదాడ( జనంసాక్షి):**
కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ ఇంట్లో శివ పరమాత్మునికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు .చిదేళ్ళ పవన్ కుమార్ శర్మ ,అనుముల భరద్వాజ శర్మ, మంత్రోచ్ఛరణతో శివమాల ధరించిన గురు స్వాములు కే వెంకన్న, కె వెంకటేశ్వరరావు మరియు శివ స్వాములతో శ్రీనివాస నగర్ శివ పాటలతో భజనలతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివ పరమాత్మునికి పంచామృతాలతో పుష్పాలతో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు . అనంతరం కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పరమేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ మరియు కె.ఎల్.ఎన్ శ్రవణ్ కుమార్, డాక్టర్ పవన్ కుమార్ గౌడ్ , కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఈనెల 15న స్పెషల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోండి

### మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్



**మునగాల, నవంబర్ 11(జనంసాక్షి):** రాజీ మార్గమే రాజ మార్గమని, సమన్యాయం సత్వర పరిష్కారం అవుతుందని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15న కోదాడ కోర్టునందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. సమయాన్ని,డబ్బులను ఆదా చేసుకోవాలని, కక్షసాధింపు విధానాలతో ఏమీ సాధించ లేమన్నారు. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

## బాల్య వివాహాలను అరికడదాం.. సిపిడిఓ నిర్మల



**కనగల్, నవంబర్ 11 (జనంసాక్షి)**
బాల్యవివాహాలను అరికడదామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఐసిడి ఎస్ సిపిడిఓ టి నిర్మల అన్నారు. మండలంలోని ధర్వేశిపురం అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఓ నిర్మల మాట్లాడుతూ బాల్య వివాహాలు, అక్రమ దత్తత మార్గదర్శకాలపై వివరిస్తూ 18 సంవత్సరాలు పైబడిన యువతులకు వివాహం చేయాలని బాల్య వివాహాలు చేసినట్లయితే వారికి పుట్టే పిల్లలు జన్యు లోపంతో ఇబ్బందులు పడతారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే దత్తత తీసుకోవాలని, అక్రమ దత్తత తీసుకుంటే వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి దేవి రెడ్డి పద్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, అలుగుబెల్లి అరుణ, జ్ఞానేశ్వరి, తదితరులున్నారు.

### హాలియాలో నేడు విద్యుత్ అంతరాయం

**హాలియా, నవంబర్ 11 జనంసాక్షి:**
హాలియా టౌన్‌లో సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా నేడు (మంగళవారం) హాలియా పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనునని విద్యుత్ శాఖ ఏఈ ధనరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33/11 కేవీ హాలియా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు.. గృహ, వాణిజ్య పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.



## కోదాడలో పోలీసులు విస్తృత తనిఖీలు

**కోదాడ,( జనంసాక్షి):**
డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా కోదాడ పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతా కు ప్రాధాన్యత కల్పిస్తూ తనిఖీలు చేశారు. బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ లో ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.



## డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం

సూర్యాపేట(జనంసాక్షి):
ప్రతి రోజు డ్రైఫ్రూట్స్, మిల్లెట్స్ తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ అండ్ మిల్లెట్స్ నిర్వాహకులు గుగులోతు మల్సూర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఆంజనేయ డ్రై ఫ్రూట్స్ అండ్ మిల్లెట్స్ దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. డ్రై ఫ్రూట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఇవి గుండె, మెదడు, ఎముకలు, చర్మం, జుట్టుకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. రోగ నిరోధక శక్తిని పెంచేందుకు, రక్తహీనతకు, గుండె పనితీరును మెరుగుపరిచేలా, బరువును నియంత్రించడానికి, ఒత్తిడిని దూరం చేసేందుకు డ్రై ఫ్రూట్స్, మిల్లెట్స్ దోహదపడతాయని తెలిపారు. తొమ్మిది రకాల డ్రైఫ్రూట్స్ ను 999 రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**రామన్నపేట, నవంబర్ 11 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి చేసిన మౌలానా ఆదర్శ జీవనం, జాతీయ విద్యా దినోత్సవ ఉద్దేశం, దాని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను, సమానవకాశాల విలువను, మానవతా దృక్పధాన్ని పెంపొందించడం తదితర అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, రేవతి, మంజుల, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత , గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్ల నిధులు విడుదల చేయాలి

✧నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి

✧బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపుతో ఉంది

✧సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య

**భువనగిరి, నవంబర్ 11(జనం సాక్షి)**
నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకులు అలసత్వానికి నిదర్శనం అని ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించినారు. ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్లు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలన మరియు రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో, లప్పనాయక్ తండా, తిమ్మాపురం, చౌక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగాని వదిలేసి గద్దె దిగిందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు వ్యవసాయ కూలీలకు వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయి విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, మరియు రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుంది తెలిపారు. నిర్వాసిత గ్రామమైన చౌక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక, అప్పులు కట్టలేక తమ పిల్లల పెళ్ళిలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని మా క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది అని అన్నారు. ప్రభుత్వ భూమి మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని, ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం రైతులు చాలా కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో సంవత్సరాలు తరబడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. 2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో కూడా అవకాశం కల్పించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక



పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము నిర్వాసితులకు రావలసిన డబ్బులకు అందించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మీ నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, యండి బాబు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం



**తుంగతుర్తి నవంబర్ 11 (జనంసాక్షి)**
మండల కేంద్రానికి చెందిన సందు వినోద్ తల్లి అయిన సందు ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది దీంతో అతడి బాల్య మిత్రులైన కొందరు ముందుకు వచ్చి మిత్రుడికి అండగా తమవంతుగా 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేసి మిత్రుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో కొండరాజు, ఉప్పుల రాంబాబు, పెండెం రామ్మూర్తి, ఎస్ కే హుసేన్, గోపగాని వెంకన్న, ఎనగందుల అఖిల్, ఎండి అబ్దుల్,అక్కినపల్లి నరేష్, సందు రామ్మూర్తి, సందు వంశీ, ఎలగందుల మణికుమార్, తదితరులు మిత్రులు పాల్గొన్నారు

## మెరుగైన విద్యుత్ సేవల కొరకు కరెంటోళ్ల ప్రజా బాట



**దేవరకొండ, నవంబర్ 11 (జనంసాక్షి):** ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా దేవరకొండ సబ్ డివిజన్ విద్యుత్ అధికారులు నేరుగా ప్రజల వద్దకు వెళ్తున్నారు. తాజాగా మంగళవారం పట్టణంలోని కిడ్జి స్కూల్ ప్రజా బాట కార్యక్రమం నిర్వహించి ప్రజల విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకొని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పరిసరాలను శుభ్రపరిచారు. వారంలో మూడు రోజుల పాటు ప్రజా బాట కోసం వస్తారని తెలిసి ప్రజలు సైతం తమ సమస్యలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఏడిఈ సైదులు, ఏఈ రాజేష్ తెలిపారు. ప్రజా బాట కార్యక్రమం ఫలితంగా దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు అప్పటికప్పుడు వచ్చే సమస్యలు సైతం పరిష్కారమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ అలీ,లైన్మాన్లు వెంకటేశ్వర్లు, ఠాగూర్, సత్యనారాయణ, రాంబాబు, విజయ్, జూనియర్ లైన్మాన్లు శ్రీను, వెంకటయ్య,వినోద్, ఆర్టిజన్లు వెంకటయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలంటూ సబ్ కలెక్టర్ కు సీపీఐ నాయకుల వినతి



మిర్యాలగూడ, నవంబర్ 11,( జనంసాక్షి)
మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ రైతు సంఘం నాయకులు మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. రైస్ మిల్లుల పరిశీలనకు వచ్చిన సబ్ కలెక్టర్ను సూర్య రైస్ మిల్లులో కలిశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యలు మాట్లాడుతూ తుఫాను వలన వందల ఎకరాలు నేలమట్టమై రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని నేటి వరకు అగ్రికల్చర్ అధికారులు పంట నష్టం పై సర్వే చేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామానికి అయినా పోలేదన్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడుతూ పండినటువంటి వరి ధాన్యాన్ని కోసేందుకు కోత మిషన్లు దొరక్క చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తుఫాన్ దాటికి దిగుబడి తగ్గిపోయిందని, ఇప్పటివరకు కోసిన పొలాల్లో ఒక ఎకరానికి 25 బస్తాల నుండి 30 బస్తాల వరకే దిగుబడి వచ్చిందని,దాని వలన రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. ధాన్యం తడిసి రంగు మారడంతో మిల్లర్లు కొర్రీలు పెట్టి రైతుల దగ్గర నుండి ధాన్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారన్నారు. అసలే తుఫాను వలన నష్టపోయిన రైతులకు పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు ధాన్యానికి అభ్యంతరాలు పెట్టకుండా బేషరతుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధరలు తగ్గించవద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల లింగయ్య, ఎం ఆశీర్వాదం డి ఉపేందర్,బి బాలకృష్ణ జి సతీష్,జి వెంకటయ్య, మట్టయ్య,రవీందర్,నాగు నాయక్, వెంకన్న, శివలింగం,రాములు యాదగిరి,విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.



## మొంథా తుఫాన్ కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

నష్ట పోయిన రైతులకు ఎకరానికి 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్, నవంబర్ 11 (జనం సాక్షి) :
మొంథా తుపాన్ ప్రభావం వల్ల నష్ట పోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలనీ, కొనుగోలు చేసిన ధాన్యం బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో నెమ్మాది మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని, తేమ శాతం పేరుతో రైతులను మోసం చేయవద్దు అని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా గ్రామాలలో అభివృద్ధి కుంటుబడిపోయిందని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని అంతర్గత రోడ్లు నిర్మించాలి, ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు సరిపడా మందులు లేవని, వైద్య శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీద రాములు, తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాల వలన వరి పంటకు తీవ్ర నష్టం

నష్టపరహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

చిర్ర సాంబమూర్తి యాదవ్

వేములపల్లి నవంబర్ 11 (జనంసాక్షి)
వేములపల్లిగ్రామానికిచెందినరైతుచిర్రసాంబ మూర్తి యాదవ్ 9 ఎకరాలు కోలుకి చేస్తునాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పొలంలోని వరి పంటతీవ్రంగా దెబ్బ తిని పొలంలో మొక్కలు నేల వాలాయనిప్రభుత్వం నష్టపరిహారంఅందించిఆదుకోవాలనిమంగళవారం వేములపల్లి మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రంఅందజేశారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జేజిఎల్ 27356, రథం విత్తనాలను త్రిపురారం మండలం కంపసాగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచితీసుకు రావడం జరిగింద న్నారు. దీని వలన పంట పెట్టుబడి తోపాటు పెద్ద మొత్తం లో ఆర్థికంగా నష్టపోయానని, వ్యవసాయ అధికారులు తక్షణమే పొలాన్ని సందర్శించి, పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాకు నష్టపరిహారం అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ఘనంగా మండాది మల్లమ్మ విగ్రహ ఆవిష్కరణ వేడుక

పెన్ పహాడ్, నవంబర్ 11 (జనంసాక్షి) :
మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మండాది రమేష్, మండాది సతీష్, కూతురు సునీత, మాతృమూర్తి మండాది మల్లమ్మ మృతి చెంది ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం నాగులపాటి అన్నారం గ్రామంలోని స్వగృహ, క్షేత్రంలో మండాది మల్లమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి, సరత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పోతు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, మల్లమ్మ భర్త మండాది పిచ్చయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండాది మల్లమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఐ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధారావత్ సూర్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆర్తి కేశవులు, దామోదర్ రెడ్డి, కొండేటి బిక్షం రెడ్డి, నకిరేకంటి వెంకన్న (కేకే), బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండాది పిచ్చయ్య జిల్లా నాయకులు,రియాల్టర్ మండాది రమేష్ మాతృమూర్తి మండాది మల్లమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా గృహంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు .

## ఆయిల్ పామ్ సాగు చేయండి ప్రతి నెల నికర ఆదాయం పొందండి

ఉద్యానవన శాఖ అధికారి రావుల విద్యాసాగర్

మునుగోడు నవంబర్11(జనం సాక్షి):
మునుగోడు మండల కేంద్రంలో ఉద్యాన శాఖ పిఎసిఎస్ మునుగోడు పరిధిలోని రైతులతో ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు. భారతదేశం లో పెరుగుతున్న జనాభా తగ్గట్టుగా ప్రతి ఒక్కరికి ఆహారంలో నిత్య అవసరం అయినా నూనెపంట ఇది, ఇప్పటికే మన దేశానికి సరిపడా నూనె పంటల సాగు లేక మనం ప్రతి సంవత్సరం సుమారు ఎనభై వేల కోట్ల నుండి ఒక లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నూనె కోసం ఖర్చు చేస్తున్నారనీ,మన దేశ అవసరాలకు సరిపడా నూనె లేని కారణంగా మన దేశవ్యాప్తంగా సాగుకు అవకాశం ఉన్న చోట రైతులను ప్రోత్సహించి ఆయిల్ పామ్ పంటకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకం అందిస్తుందనీ,మునుగోడు నియోజకవర్గం లో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయి కాబట్టి మన ప్రాంత నేలలు అనుకూలం,కాబట్టి నీరు ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని రైతులను కోరారు. మునుగోడు నియోజకవర్గం లో 1600 ఎకరాలు సాగు అయింది, పాల చౌడు నేలలు తప్ప నీరు ఉన్న ప్రతీ రైతు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునుగోడు మండల ఏ వో పద్మజ,మునుగోడు క్లస్టర్ ఏ ఈ ఓ మౌనిక, పిఎసిఎస్ మునుగోడు డైరెక్టర్ దుబ్బ గోపాల్,మానిటరింగ్ అధికారి రేణుక, సీఈఓ సుఖేందర్,సిబ్బంది అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామినాథ్, చంద్రశేఖర్, మునుగోడు పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి,శ్రీను రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఎక్స్ రే సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ సెంటర్లకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అనేక ఆసుపత్రులలో సరిపడా సిబ్బంది, వైద్య పరీక్షల కేంద్రాలు, సౌకర్యాలు లేవన్నారు. డయాలసిస్ సెంటర్లను పెంచాలన్నారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శిథిలావస్థలోకి చేరుకున్నాయని తెలిపారు. మద్దిరాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. మునగాల, మోతె, నేరేడుచర్ల, తిరుమలగిరి, అర్వపల్లి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మందుల కొరతను నివారించి అన్ని రకాల మందులు దొరికేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 పడకలు ఏర్పాటు చేసి, 24 గంటలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని అన్నారు. మునగాల మండల కేంద్రంలో పోస్టుమార్టం కేంద్రాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ కు,డిఎంహెచ్ఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, మిట్టపల్లి లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, పేరుమాండ్ల రాజారావు, అంజపల్లి లక్ష్మయ్య, కొండమీది రాములు, ఆరే.రామకృష్ణారెడ్డి, బచ్చలకూర రాందాస్, దేవరకొండ యాదగిరి, బొప్పాని సులేమాన్, షేక్ జహంగీర్, ఇట్ట మల్ల స్టాలిన్, గుర్రం గోపాల్ రెడ్డి, కంచుగట్ల శ్రీనివాస్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

## కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం : డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

రామన్నపేట, నవంబర్ 11 (జనంసాక్షి): స్వాతంత్ర సమరయోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం అందించిన సేవలు మరువలేనివని కళాశాల ప్రిన్సిపల్ రాహత్ ఖానం అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగం అభివృద్ధి కోసం ఎంతో పాటు పడ్డారని, అనేక విశ్వవిద్యాలయాలను స్థాపించి విద్యారంగం అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడని అన్నారు. చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ ఆజాద్ గొప్ప దేశభక్తుడని, జాతీయోద్యమంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించాడని అన్నారు. అంతే కాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక విద్యా సంస్కరణలు తీసుకురావడంలో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న మంజుల,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్.వెంకట్ గౌడ్, ఎం. అనిత, డాక్టర్ ఆర్.శ్రీను, టి. శ్రీనివాస్ తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.






### భువనగిరి లో నూతన హ్యుందాయ్ వెన్యూ ఆవిష్కరణ ముఖ్య అతిథి సి ఐ. రమేష్

భువనగిరి, నవంబర్ 11(జనంసాక్షి)

ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ సంసాయ్ హ్యుందాయ్, భువనగిరి లో నూతన హ్యుందాయ్ వెన్యూ 2025 మోడల్ కారును ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి సి.ఐ. రమేష్ , లైబ్రరీ చైర్మన్ శ్రీ ఎం.డి. అవైస్ రహ్మాన్ చిష్టీ , మరియు సి.ఆర్.టి.వి. జర్నలిస్టు చిరంజీవి పాల్గొని కొత్త వెన్యూ కారును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ు కొత్త హ్యుందాయ్ వెన్యూ 2025 అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, మరియు ఆకర్షణీయమైన రూపకల్పనతో వినియోగదారుల మనసును గెలుచుకుంటుందని తెలిపారు. యువత మరియు కుటుంబ వినియోగదారుల కోసం ఇది ఒక సరైన ఎంపిక అని అభిప్రాయపడ్డారు.సంసాయ్ హ్యుందాయ్ భువనగిరి ప్రతినిధులు మాట్లాడుతూ కొత్త వెన్యూ బోల్డ్ డిజైన్, స్మార్ట్ కనెక్టివిటీ, మరియు అధిక మైలేజ్ ఫీచర్లతో మార్కెట్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని వివరించారు. వినియోగదారుల కోసం టెస్ట్ డ్రైవ్ సౌకర్యం, సులభమైన ఫైనాన్స్ ఆఫర్లు, మరియు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ఆత్మకూర్ ఎస్: (జనంసాక్షి)

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తహసిల్దార్ అమీన్ సింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆత్మకూర్ ఎస్ లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నెమ్మికల్ గ్రామంలో మ్యాక్ ఆధ్వర్యంలో నిర్వహించే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, కాంటాలైన ధాన్యాన్ని వెంటనే లారీలోకి ఎక్కించి పంపించాలని సూచించారు. అదేవిధంగా రైతులు దాన్యంలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆరబెట్టాలని సూచించారు ధాన్యాన్ని ఎంత ఎక్కువ ఆరబెడితే అంత తొందరగా మ్యాచ్చర్ వచ్చి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని దీనికి రైతులందరూ సహకరించాలని తెలిపారు.





### కామ్రేడ్ చకిలం యాదగిరిరావు 25వ వర్ధంతి

ఆత్మకూర్ ఎస్: (జనంసాక్షి)

మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామములో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చకిలం యాదగిరిరావు 25వ వర్ధంతిసందర్భంగా అమరవీరుల సభలు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు నాగిరెడ్డి సత్యనారాయణ సింగ్ కోళ్ల వెంకయ్య ఎమర్జెన్సీ చీకట్లో కామ్రేడ్ గౌట్టిముక్కుల జానకిరామ్ రెడ్డి నీలం రామచంద్రయ్య జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వీరులందరికీ విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈరోజు జెండా ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ నైజాం నవాబులు అదరగొట్టిన యాదగిరిరావు వర్ధంతి సందర్భంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి బయ్య లింగయ్య డాక్టర్ మాన్పురి స్వామినాథం భయ్యా వెంకన్న బయ్యగున్నారి ఇరుగు మల్లయ్య గుండాల మల్లయ్య ఎర్ర బచ్చాలు పెద్దింటి రామచంద్రు భయ్యా యాదయ్య అరుణోదయ జిల్లా నాయకులు బయ్య రామచంద్రు గుండాల బిక్షం దాసరి భద్రయ్య ఎలమంచి తదితరులు పాల్గొన్నారు.

### బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా వీరబోయిన లింగయ్య యాదవ్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): బీసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా తనను రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియమించినట్లు జిల్లా కేంద్రానికి చెందిన వీరబోయిన లింగయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీల హక్కుల సాధన కోసం గత 16 ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నట్లు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా తనను నియమించిన రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తానని తెలిపారు.మండల,జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి బీసీలను చైతన్యపరుస్తామని తెలిపారు.





### పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి

#### డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు.పబ్బతి వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల (జనంసాక్షి)

ఉద్యోగుల ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను అలాగే పెండింగ్లో ఉన్నటువంటి డిఏలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రెండు దశల పోరాటాన్ని డిటిఎఫ్ నిర్వహిస్తుందని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి కొచ్చర్ల వేణు అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వాలు ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఉపాధ్యాయుల పట్ల ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణిని, అవలంబిస్తున్నాయని, రావలసినటువంటి అనేక బిల్లులు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసినటువంటి బకాయిలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల అనేక రకాలైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్నటువంటి డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మండలం పరిధిలో ఉన్నటువంటి వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వాలను సేకరించడం జరిగింది దీనిలో నేరేడుచర్ల పెంచికలదిన్నె సోమవారం మేడారం జానలదిన్న, వైకుంటపురం, లాల్ లక్ష్మిపురం, మొదలైన పాఠశాలను సందర్శించి సభ్యత్వాలను సేకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద భాస్కర్, మండల బాధ్యులు శౌరి ,గోపయ్య ,కట్ట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

### కనగల్లు బ్రిడ్జి వద్ద ఆటో డీ కొట్టడంతో బాలుడు మృతి

కనగల్, నవంబర్ 11 (జనంసాక్షి)

కనగల్ బ్రిడ్జి వద్ద మంగళవారం పెద్దగోని మహేందర్ ఆటో నెంబర్ TS 05UA 2568 గల ఆటోను అజాగ్రత్తగా అతివేగంతో నడుపుతూ కొండమల్లేపల్లి వైపు మోటార్ సైకిల్ పై వెళుతున్నయెకు ల త్రివే నును ఢీకొట్టడంతో వెనక కూర్చున్నయే కు ల రూ ఫిజ్ (10) సంవత్సరాలబాలుడికి తలకు, గదమ క్రింద భాగముల పైబలమైన గాయాలు తగలడంతో 108 సహాయంతో చికిత్స కొరకు ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. యే కుల త్రివేను కు బలమైన గాయాలు తగలగా చికిత్స పొందుతున్నాడు. బాలుడి తల్లి యేకు ల సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కనగల్ ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలిపారు.

### అందెశ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): లోక కవి అందెశ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటు అని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సైదులు మాట్లాడుతూ అందెశ్రీ కుటుంబానికి సూర్యాపేట బీసీ జేఏసీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.అందెశ్రీ రచించి నటువంటి రచనలలో పేరుందిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం వారికి ఇచ్చినటువంటి గౌరవం అని అన్నారు.అందెశ్రీ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ బీసీ జేఏసీ పక్షాన ముందుకు సాగుతామని తెలిపారు. రచనలు,సాహిత్యం ద్వారా సినీ పరిశ్రమలో,ఈ సమాజం పట్ల వారికున్నటువంటి చిత్తశుద్ధిని తెలుపుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్,బీసీ జేఏసీ జిల్లా నాయకులు దుర్గం ప్రసాద్, రాజు, గణేష్, రమేష్, వెంకన్న, కిరణ్ చారి, నాగేంద్రబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

